విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18, సెప్టెంబరు 2024

పెండింగ్, మిస్సింగ్ కేసుల పురోగతి సాధించాలి

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ పోలీస్ స్టేషన్ లలో పెండింగ్‌లో ఉన్న అసహజ మరణాలు, మిస్సింగ్ కేసుల పురోగతి గురించి ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ లలో లాంగ్ పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసుల విచారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు జయ రాములు, మోహన్ రెడ్డి, ఎరిషా వలి, విజయ భాస్కర్, నంద్యాల తాలూకా సిఐ అశ్రార్ బాషా, 2 టౌన్ సిఐ ఇస్మాయిల్, సైబర్ సెల్ సోషల్ మీడియా సిఐ ప్రియతమ్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, సిసి నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర, బనగానపల్లె: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బి.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య అధ్యక్షులు గాదంశెట్టి వేణుగోపాల్ హాజరవ్వగా కేక్ కట్ చేసి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ దాదాపు 50 మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారని, ప్రపంచ దేశాలకే దిక్సూచిగా భారతదేశాన్ని ముందుకు తీసుకువెళ్తూ అట్టడుగు పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలని నిరంతరం కృషి చేస్తున్నారు మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్, మండల అధ్యక్షుడు యాదగిరి, మహేష్ పాల్గొన్నారు.

ఓజోన్ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-చాగలమర్రి : ఓజోన్ పొర పరిరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ కేవి సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చాగలమర్రి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓజోన్ పొర పరిరక్షణ వారోత్సవాలను హెచ్‌ఎం కోటయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రసాయనాల వాడకం ద్వారా,వాహనాల ద్వారా,పురుగు మందుల ద్వారా, క్లోరిన్ ఉత్పాధితాలు వాడటం మంచిది కాదన్నారు.ప్రతి విద్యార్థి మొక్కలు నాటి తమ లాగా పెంచి సంరక్షించాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు మెమెంటోలు అందించారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కండి

కలెక్టర్ రాజకుమారి

ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజోల్ మాత్రలు మింగించండి

విశాలాంధ్ర-నంద్యాల .. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ జి. రాజ కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల గాంధీ చౌక్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలు, విద్యార్థులచే స్వచ్ఛతా హి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు. నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, ఎకో టూరిజం ప్రదేశాలున్నాయని, ప్రక్క రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదం, ఆనందంగా కలిగించేలా స్వచ్ఛతను పాటించాలని కలెక్టర్ సూచించారు.

విశాలాంధ్ర-నంద్యాల : ప్రతి విద్యార్థి చేత అల్బెండజల్ మాత్రలను మింగించాలని కలెక్టర్ జిరాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత విద్యార్థుల చేత నులి పురుగుల నివారణ మాత్రలు మింగించాలని, మిస్సయిన విద్యార్థులకు ఈనెల 25న కచ్చితంగా మాత్రలు వేయాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

వరద ముంపు బాధితులకు అండగా ప్రభుత్వం

- రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి
- 1000 మంది బాధితులకు ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-నంద్యాల .. విజయవాడలోని బుడమేరు వరద బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన బాధితులు అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం పంజా సెంటర్ ప్రాంతంలో నంద్యాలకు చెందిన గురు రాఘవేంద్ర విద్యా సంస్థల తరఫున డైరెక్టర్లు షేక్షావలిరెడ్డి, మౌలాలి రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున 1000 మందికి బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్,బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరద మంపుతో నష్టపోయిన బాధితులు అందరినీ ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా బద్ధంగా అధికార యంత్రాంగం ఇంటింటికి వెళ్లి పరిశీలించి నివేదిక రూపొందించడం జరిగిందన్నారు. విపత్తు కారణంగా బాధితు లకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం, మంత్రివర్గం నిరంతరం అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, టీడీపీ మైనార్టీ నాయకుడు ఎంఎస్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ నందికొట్కూరే లక్ష్యంగా సాగుదాం..

విశాలాంధ్ర. నందికొట్కూరు .. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ నందికొట్కూరు రూపకల్పనే తన లక్ష్యమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నందికొట్కూరు పట్టణంలో ఆయన మంగళవారం ప్రారంభించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి పటేల్ కూడలి వరకు విద్యార్థులు, మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి ర్యాలీ వెళ్లి పటేల్ కూడలిలో భారీ మానవహారం నిర్వహించారు. అనంతరం నందికొట్కూరు ప్రత్యేక అధికారి ,డీఆర్డీఏ పిడి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బేబీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, పురపాలక సంఘ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఉంటే మనం ఏదైనా సాధించవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కాటేపోగు చిన్న రాజు, మొల్ల జాకీర్ హుస్సేన్, అశోక్ , భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు లాయర్ జాకీర్, జమీల్, మూర్తు జావళి, రవీంద్రారెడ్డి, రజనీకుమార్ రెడ్డి, పాలమర్రి రమేష్, అబ్దుల్లా, రసూల్, జనసేన నాయకులు రామిరెడ్డి, మద్దిలేటి, బీజేపీ నాయకులు వెంకటేష్, గోపాల్, టీడీపీ కార్యకర్తలు నిమ్మకాయల మోహన్, సిరిగిరి కళాకర్, కాటేపోగు నాగ సురేష్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర, మిడుతూరు - చెత్త రహిత నిర్మాణమే భారతదేశ లక్ష్యంగా అందరూ భాగస్వాములు కావాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం కడుమూరు గ్రామంలో "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛభారత్ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత హి సేవా పేరిట సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రోజుకు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గతంలో మరుగుదొడ్ల నిర్మాణాలను కేంద్ర ప్రభుత్వం ఒక ఉద్యమంలా చేపట్టి లక్ష్యాలను సాధించిందని గుర్తు చేశారు కార్యక్రమంలో ఎంపీడీవో జి .నాగ శేషాచల రెడ్డి, ఈవో ఆర్డీ ఫక్రుద్దీన్, టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, శాఖర్‌వలి, సర్పంచ్ జీవరత్నం పాల్గొన్నారు

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర, మిడుతూరు .. మిడుతూరు -2 రైతు భరోసా కేంద్రం పరిధిలో అధిక వర్షాల కరణంగా దెబ్బ తిన్న పంట పొలాలను మంగళవారం సీనియర్ శాస్త్రవేతలు ఎమ్మెల్యే పరిశీలించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత డా.కెవెంకట రమణమ్మ, (తెగుళ్ల విభాగం), శాస్త్రవేత్త ఎం.జయలక్ష్మి (మృత్తికా విభాగం), శాస్త్రవేత పి.పులిభాయి (జ్ఞానుశాస్త్ర విభాగం) వ్యవసాయ సహాయ సంచాలకులు సీ.విజయ శేఖర్, మండల వ్యవసాయ అధికారి పీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

90 శాతం మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో 90 శాతం మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు ఎంపిహెచ్ఓ దస్తగిరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు, కిశోర బాలికల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారన్నారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారన్నారు. వీటి నివారణ కోసం అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు వేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వీర ప్రతాప్ రెడ్డి, ఏపీఓ రవిప్రకాష్, హెల్త్ సూపర్వైజర్ రామచంద్రుడు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తల్లి పేరుతో ఒక మొక్క నాటాలి

విశాలాంధ్ర బనగానపల్లె: ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని జాతీయ ఉపాధి పథకం టెక్నికల్ ఇంజనీర్ మక్బుల్ హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కాపులపల్లె సమీపంలో రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ కొనసాగించాలంటే స్వచ్ఛమైన గాలిని పీల్చు కోవడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్, భాషా తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటండి

విశాలాంధ్ర-చాగలమర్రి : ప్రతి ఒక్కరూ మొక్కను నాటి అమ్మపై గౌరవాన్ని పెంచుకోవాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రా రెడ్డి కోరారు. మంగళవారం ప్రధాని మోదీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' పిలుపు మేరకు జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ పేరుతో మొక్క నాటాలని, చెట్లు పెంచాలన్న ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 20న మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. అమ్మకు జ్ఞాపకంగా, గుర్తుగా చెట్టు నాటాలన్నారు. ఏపిఓ నిర్మల,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే మనందరి లక్ష్యం

విశాలాంధ్ర-పాణ్యం.. పరిసరాల పరిశుభ్రతే మనందరి లక్ష్యమని జిల్లా పంచాయతీ అధికారి మంజుల వాణి అన్నారు. పాణ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వచ్ఛతే హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల ఎంపీపీ హుస్సేన్ బి,సర్పంచ్ మేకల పల్లవి,ఈఓఆర్డి సులోచన, మేజర్ గ్రామపంచాయతీ ఈవో ఆనందరావు, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులతో మానవహారం నిర్వహించి స్వచ్ఛత, పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంజుల వాణి మాట్లాడుతూ ప్రజలందరూ మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం సాగించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మిరపలో చీడపీడల నివారణ గోద్రెజ్ అగ్రోవెట్‌తో సాధ్యం

విశాలాంధ్ర- పాణ్యం : మిరపలో సమర్థవంతమైన చీడ పీడల నివారణ గోద్రెజ్ అగ్రోవెట్తోనే సాధ్యమని సంస్థ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎస్.కె పేర్కొన్నారు. "మిరప పంట ఆరోగ్యకరంగా ఉండాలంటే గ్రాసియాతోనే ప్రారంభించండి" అని రైతులను గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రోత్సహి స్తుందన్నారు. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57 శాతం మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించిందని గుర్తు చేశారు.

మిరప 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణ, వాటి విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తున్నాయని తెలిపారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని పునరుద్ఘాటిస్తుందని రాజవేలు ఎస్.కె అన్నారు. ఎకరానికి 160 మి.లీ. గ్రాసియాని 2 సార్లు వినియోగించటం కోసం సిఫార్సు చేస్తున్నామని - మొదట 15-25 రోజుల మధ్య.. తర్వాత 10 రోజుల వ్యవధిలో రెండోసారి వినియోగించాలని సూచించారు.

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహాలు కల్పిస్తున్నదని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిని ధరణి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ బి కే కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మామిడి జామ, దానిమ్మ, ఉసిరి,అల్లనేరేడు, చింత, హైబ్రిడ్ కూరగాయల సాగు, పూల తోటల సాగు, డ్రాగన్ ఫ్రూట్స్ తదితర పండ్ల తోటలకు హెక్టారుకు 40 శాతం సబ్సిడీతో రూ 13 వేల నుండి 50 వేల వరకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నీటి కుంటలు పాలి హౌసులు, షెడ్ నెట్ హౌస్ లు కోల్డ్ స్టోరేజీలు, ప్లాస్టిక్ మల్చింగ్ కోల్డ్ రూములు ప్యాక్ హౌసులు తదితర వాటికి 50 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. చిన్న ట్రాక్టర్లు,పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేర్లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేర్లు తదితరు వాటికి 45 నుండి 50 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ బనగానపల్లె : పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఎంఈఓ స్వరూప ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఎస్.ప్రతాప్, ముకుంద రెడ్డి, జె విజయలకు దుశ్శాలువతో పూలమాలతో సత్కరించారు. ఎంఈఓ స్వరూప మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు కూడా విధి నిర్వహణలో సక్రమంగా ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని నూతన ప్రభుత్వం విద్యా విధానంలో చేస్తున్న కొత్త మార్పులకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.

గొప్ప చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర నంద్యాల అర్బన్:: దేశంలో గొప్ప చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని జిల్లా కార్యదర్శి ధనంజయ్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని వివిధ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ నాయకులు తరుణ్ పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-చాగలమర్రి : సచివాలయల సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బిసి కార్పోరేషను ఈడి,మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్ హెచ్చరించారు. మంగళవారం చాగలమర్రి పట్టణం లోని 2వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్ దౌలా, ఇన్‌చార్జ్ ఈఓ తాహీర్‌హుసేన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ సృష్టికి ముందే విశ్వకర్మ జన్మించడంతో పాటు కమ్మరి, వడ్ల స్వర్ణ, శిల్ప, కాంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి ఎంతో సేవలు చేశారని అన్నారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యమాచారి, అసాధ్యమా చారి, శివ రంగయ్య, వెంకటేశ్వర్ల చారి, రాఘవాచారి, మురళీధర్ ఆచారి, నారాయణ చారి, విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి షమీమ్ బాను, అంజద్ షరీఫ్ ఆధ్వర్యంలో స్థానిక ముల్లాన్ పెటలోని మున్సిపల్ బాలికల ఉన్నత ఉర్దూ పాఠశాలలో నిరుద్యోగ ఉర్దూ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి షారూఖ్ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉర్దూ మాధ్యమం స్కూల్ అసిస్టెంట్, ఎస్జిటి పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్, అసోసియేషన్ పాల్గొన్నారు.

అప్కాస్ ఉద్యోగులకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

- ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రణత్, నాగరాముడు

విశాలాంధ్ర - నంద్యాల : అప్కాస్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు విడుదల చేయకపోతే ఉద్యమం ఉద్ధృతం చేస్తామని, అప్కాస్ ఉద్యోగస్తులతో కలిసి నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట మంగళవారం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రణత్, నాగరాముడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్కాస్ పేరుతో గత ప్రభుత్వం ఒక్క రోజులోనే నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత కలిగిన వారు తక్షణమే డ్యూటీలో జాయిన్ అవ్వాలని చెబితే ఏమి ఆలోచన చేయకుండా ఉద్యోగంలో జాయిన్ అయి గత 15 నెలలుగా ఉద్యోగం చేస్తున్న ఉద్యోగస్తుల సేవలను గమనించకుండా ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. గత ప్రభుత్వంలో వచ్చిన జాబులు అని ప్రభుత్వం ఆలోచన చేయకుండా ప్రస్తుత ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతూ జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నంద్యాలలో న్యాయశాఖ మంత్రి ఫరూక్, ఎంపీ శబరి స్పందించి వారి జీతాలు విడుదల చేసేందుకు కృషి చేయాలన్నారు. జీతాలు తక్షణమే విడుదల చేయకపోతే ఉద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ విష్ణు, రవి, మధు, నాయ కులు లోకేష్, పాములేట్టి, జనార్దన్, ఉద్యోగస్తులు జక్కం రవి, మల్లేశ్వరి,పర్వీన్, హరి కృష్ణ ఇంద్రసేనారెడ్డి, వినోద్ కుమార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఉర్దూ సాహిత సమ్మేళనం

విశాలాంధ్ర-నంద్యాల .. మస్జిద్-ఎ-రసూల్‌లో నాతియా ముషాయిరా ఉర్దూ ప్రియులను అలరించింది. రాష్ట్ర ఇత్తేహాదుల్ ఉలమాల ఆధ్వర్యంలో జరిగిన ఉర్దూ గేయకారుల నాతియా ముషాయిరా కు హాఫీజ్ ముహమ్మద్ సలీం పర్వేజ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హైదరాబాదు పీఠాధిపతి సయ్యద్ హుస్సేన్ పీర్, మౌలానా అబ్దుల్ మజీద్, ఇత్తేహాదుల్ ఉలుమా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముఫ్తీ షఫీవుల్లా,ఎండి షాకీర్, మౌలానా నసీర్ అహమ్మద్, మౌలానా ఖలీల్ అహమ్మద్ , మౌలానా ఇద్రీస్, ప్రముఖ జాతీయ స్థాయి ఉర్దూ గాయకులు, యుపి ప్రతాప్ ఘడ్ కు చెందిన హాఫీజ్ సిద్దీఖ్, హైదరాబాద్ ఖారి మౌలానా అబ్దుల్ రెహమాన్, నెల్లూరు కు చెందిన హాఫీజ్ ఉస్మాన్, మౌలానా జాకీర్, వెలుగోడు మౌలానా జావీద్ రషాది, మౌలానా రఫీ, మౌలానా నయీం సిరాజి, మౌలానా హమ్మద్ జిలానీ, యం.డి ఇమ్రాన్, సాఫ్టవేర్ ప్రముఖులు యస్.హుసేన్, ఇర్ఫాన్ అలి నంద్యాల ఉర్దూ కవులు పాల్గొని మధురమైన స్వరంలో ప్రవక్త ముహమ్మద్ (స) గుణ గణాలు, జీవిత ఘట్టాలు వివరించారు. అనంతరం కవులకు శాలువా కప్పి మెమొంటోలతోఘనంగా సత్కరించారు.

విశాలాంధ్ర, నందికొట్కూరు స్థానిక నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సునీత అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ హిందీ భాషను ప్రతి ఒక్కరు అభ్యసించాలనీ హిందీ భాష వచ్చిన వారు దేశంలో ఎక్కడైనా ఉద్యోగ జీవితంలో స్థిరపడవచ్చునని తెలిపారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఆర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ హిందీ భాష చాలా సరళమైన భాష అని కేంద్ర ప్రభుత్వం అధికార భాష అని కావున విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవాలన్నారు.

విజయవాడ వరద బాధితులకు దాతల ఆపన్నహస్తం ..

విశాలాంధ్ర-వెలుగోడు: వరద భాధితుల సహాయార్థం, పొదుపు లక్ష్మి మహిళలు తాము సేకరించిన రూ.1957950లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర రెడ్డి ద్వారా సి.ఎం సహాయ నిధికి అందజేశారు. మండలాల వారిగా ఆత్మకూరు రూ.349855, బండి ఆత్మకూరు రూ.520000, మహానంది రూ.345545, శ్రీశైలం రూ. 231500, వెలుగోడు రూ.511050 లు మహిళల ద్వార సేకరించి సి. ఎం. సహాయ నిధికి ఇచ్చినందుకు ఎమ్మెల్యే అభినందించారు.

రూ.49,999లు అందజేసిన ఉప్పర సంఘం నాయకులు

విశాలాంధ్ర-నంద్యాల : రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల జిల్లా భగీరథ నగర (ఉప్పర) సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్‌కుమార్, జిల్లా ట్రెజర గాజుల పల్లె శ్రీనివాసులు, సంఘం నాయకులు వరద బాధితుల సహాయార్థం 49,999 ఆర్థిక సహాయం అందజేశారు.

గ్రామీణ వైద్యుల చేయూత

విశాలాంధ్ర. నందికొట్కూరు : నంది కొట్కూరు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట రమణ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామీణ వైద్యులు సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం రూ.65,800ల చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు అందజేశారు. వైద్యులు, వనజ, కుమార్, ఎంఎం భాష, రమణారెడ్డి, సలీం, మహమ్మద్ భాష, శ్రీనివాసులు పాల్గొన్నారు

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18, సెప్టెంబరు 2024

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి ..

ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దకడబూరు తహశీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి ఉన్న ప్రతి ఒక్క అధికారి ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లో ఉన్న సమస్యను గుర్తించి వాటి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యంపై అధిక ప్రాధాన్యతతో విధులు నిర్వహించాల న్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం గతంలో తక్కువ శాతంలో ఉందని తెలిపారు. డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి వారిని బడిలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న హౌసెంగ్ పనుల పురోగతి పెంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అంతకుముందు తహశీల్దారు కార్యాలయంలోని పరిసరాలను, రికార్డు రూమ్, ప్రతి గదిని తనిఖీ చేసి పరిశీలించారు. కార్యాలయం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనాథ్, ఎంపీడీవో జనార్దన్, ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ సాయి కుమార్, పంచాయితీ రాజ్ ఏ.ఈ మల్లయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాహసీల్దారు కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర-ఆదోని: ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దకడబూరు తహశీల్దారు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయి ఉన్న ప్రతి ఒక్క అధికారి ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లో ఉన్న సమస్యను గుర్తించి వాటి సమస్య పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యంపై అధిక ప్రాధాన్యతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతంపై దృష్టి పెట్టాలన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ వరకు ర్యాలీ, మానవహారం కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి సూచనల మేరకు "స్వచ్ఛతా హీ సేవా-2024" అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభించడంతో పాటు జిల్లాలో కూడా 15 రోజులు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గాంధీజీ 150వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి స్వచ్ఛతా ప్రతిజ్ఞ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం 3 విభాగాలుగా విభజించి నిర్వహించడం జరుగుతుందని అందులో ముందుగా "జన్ భగీదారీ" ద్వారా ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. 2వది శుభ్రత మీద డ్రైవ్ జరుగుతుందని అందులో బహిరంగ ప్రదేశాలు, రోడ్స్, డ్రైన్స్, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. 3వ కార్యక్రమంలో సఫాయి కరమాచారిలతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి గ్రామ పంచాయతీలో మండల స్థాయి సిబ్బందితో పాటు జిల్లా స్థాయి అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే చరితారెడ్డి మాట్లాడుతూ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వాతావరణం పొల్యూషన్ కాకుండా ఉంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ

ప్రజలందరూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం పాల్గొని నగరాన్ని మంచి సుందర నగరంగా తీర్చిదిద్దాలని మేయర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంఛార్జి మున్సిపల్ కమీషనర్ రామలింగేశ్వర్ మాట్లాడుతూ

చెత్తను ఎక్కడ అక్కడ పడేయకుండా తడి, పొడి చెత్తగా విభజించి నగరపాలక సంస్థకు ఇవ్వడం ద్వారా సేంద్రీయ ఎరువులు తయారు చేయడం జరుగుతుందన్నారు. డంపింగ్ యార్డులో పొడి చెత్త ద్వారా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పర్యావరణం రక్షణ కోసం ప్రతి ఇంటి ముందు తప్పనిసరిగా చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఎస్డిఓ భూపతి రావు, డిపిఓ నాగరాజు నాయుడు, మెప్మా పిడి నాగశివలీల, డిఆర్డిఎ పిడి సలీం బాషా పాల్గొన్నారు.

చిన్న వయస్సు నుండే స్వచ్ఛతను అలవరచుకోవాలి

విశాలాంధ్ర-ఆదోని : అనుదిన జీవితంలో స్వచ్ఛత అనేది ఒక భాగం కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆదోని మండలం మండిగిరి పంచాయితీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులతో కలసి కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సు లో నుండే స్వచ్ఛతను అలవరచుకోవాలి అన్నారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఎలాంటి అనారోగ్యాలు రావు అని అన్నారు. విద్యార్థులతో మానవహారంగా ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఆవరణంలో తల్లి పేరుతో సబ్ కలెక్టర్ ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీత వాణి, ఎపిడి లోకేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులను నులిమేద్దాం

విశాలాంధ్ర : కోడుమూరు .. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంపిహెచ్ఈఓ నరసప్ప ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు పాఠశాల విద్యార్థినులకు కోడుమూరు గ్రామ సర్పంచ్ భాగ్యరత్న,మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సర్పంచ్ భాగ్యరత్న మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగులు ఉన్నట్ల యితే పోషకాహార లోపం,రక్తహీనత,శారీరక, మానసిక పెరుగుదల లోపం కలిగి ఉంటారని దీని ద్వారా విద్యార్థులు చదువుపై ఏకాగ్రతను,నేర్చుకునే సామర్థ్యాన్ని కోల్పోతారని తెలిపారు.వీటి నివారణకు గోళ్ళను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.ఎప్పుడు శుభ్రమైన నీటిని,ఆహారాన్ని తీసుకోవాలని, కూరగాయలు పళ్ళను శుభ్రంగా నీటితో కలిగిన తర్వాతనే తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

విశ్వాన్ని సృష్టించిన రూపకర్త విరాట్ విశ్వకర్మ భగవాన్ : ఎంపీ బస్తిపాటి నాగరాజు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విశ్వాన్ని సృష్టించిన రూపకర్త విరాట్ విశ్వకర్మ భగవాన్ అని కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని నిర్వహించారు. కర్నూల్ ఎంపీ మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన రూపకర్త విశ్వకర్మ భగవాన్ అన్నారు. మారుతున్న కాలాన్ని అనుసరించి ఆర్థికంగా, రాజకీయంగా, విద్యపరంగా బీసీలందరూ అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బిసిలు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సమస్యలు ఎమైనా ఉంటే తన దృష్టికి తీసుకొని వచ్చిన యెడల వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ భగవాన్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విరాట్ విశ్వకర్మ భగవాన్ నైపుణ్యానికి, జ్ఞానానికి, టాలెంట్ కి ప్రతీక అన్నారు. సృష్టి నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. బిసి కులాలలో ఎక్కువ మంది నైపుణ్యత మీద ఆధారపడి స్వయం ఉపాధిలో ఎక్కువ మంది ఉంటారని, సమాజనికి అవసరమయే వస్తువులను చేతి వృత్తులు ద్వారా తయారు చేస్తారన్నారు. ఎకానమీలో గాని, నిత్యావసర వస్తువులను తయారు చేయడంలో గాని బిసిలు కీలకపాత్ర పోసిస్తారన్నారు. మారుతున్న రోజులను బట్టి టెక్నాలజీని వినియోగించుకొని కార్పొరేట్ వారికి దీటుగా నైపుణ్యతను మరింత పెంచుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు గాను భారత ప్రధాని నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి పనిముట్లను ఇవ్వడం, నైపుణ్యత శిక్షణ ఇవ్వడం లాంటి వెసులుబాటు కల్పించారన్నారు. తొలుత విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఎంపీ బస్తిపాటి నాగరాజు, జేసీ డా.బి.నవ్య, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బీసీ సంఘం నాయకులు ధనుంజయ్, కులమాల శ్రీనివాసచారి, విజయచారి, కల్లూరు రాఘవచారి, ఆదినారాయణ చారి, శ్రీనివాసులు, కుబేరస్వామి, బత్తుల లక్ష్మీకాంతయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు..

ఘనంగా హిందీ భాషా పక్షోత్సవ వేడుకలు..

భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

విశాలాంధ్ర-కల్లూరు: మాతృభాష తెలుగుతో పాటు ప్రతి ఒక్కరూ హిందీలో ప్రావీణ్యత సాధించాలని హిందీ భాషా పక్షోత్సవ వేడకలు కర్నూలు జిల్లా కల్లూరు మండలం ఉలిందకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. హిందీ భాషా దినోత్సవం (సెప్టెంబర్ 14) సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభమైన పక్షోత్సవాలను భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయం నిర్వహించింది. విద్యార్థులకు హిందీ భాషకు సంబంధించి పలు పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని శ్రీమతి లీలావతి మాట్లాడుతూ హిందీ భాష భారతీయులందరినీ సంఘటితంగా నిలిపి ఉంచుతుందని పేర్కొన్నారు. హిందీ నేర్చుకోవటం ద్వారా దేశంలో ఎక్కడైనా మన భవిష్యత్ ను సులభంగా అభివృద్ధి పథంలో సాగించవచ్చని పేర్కొన్నారు. రాజభాష పాఠశాల హిందీ ఉపాధ్యాయిని శ్రీమతి పద్మలత మాట్లాడుతూ, మాతృభాష తెలుగుతో పాటు జాతీయ భాష అయిన హిందీని ప్రతిఒక్కరూ కచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. తెలుగు సాహిత్యంలో మనవైన సంస్కృతి సంప్రదాయాలు ఎలా దాగి ఉన్నాయో, అదేవిధంగా హిందీ ద్వారా దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సంస్కృతు లను అర్థం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార సహాయకులు ఫణికుమార్, పాఠశాల హిందీ ఉపాధ్యాయిని గౌరి సుభాషిణి, స్కూల్ అసిస్టెంట్ శ్రీ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని బ్యాంకు మేనేజర్‌పై చర్య తీసుకోండి

- సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్

విశాలాంధ్ర-పెద్దకడబూరు : సమయపాలన పాటించని బ్యాంకు మేనేజర్ రంగప్పపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్‌యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకడబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకులోని ఖాతాదారులపై మేనేజర్ రంగప్ప దురుసుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సెలవుల పేరుతో బ్యాంకుకు ఇష్టాను సారంగా డుమ్మా కొడుతున్నారన్నారు. ఖాతాదారులు ఎవరైనా బ్యాంకులో ఖాతా సమస్యలపై వెళితే రేపు రా ఎల్లుండి రా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో రుణాలు కావాలన్నా రెకమెండేషన్ పెట్టుకొని

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర యాదవ్

దళారులతో లావాదేవీలు నడుపుతున్న బ్యాంకు మేనేజర్ రంగప్పపై బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, నాయకులు తిక్కన్న, రెక్కల గిడ్డయ్య, భాషా, వీరాంజనేయులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ..

విశాలాంధ్ర మద్దికెర : మద్దికెరలో మంగళవారం ఎమ్మెల్యే కె.యి శ్యామ్‌కుమార్ చేతుల మీదుగా 96 మంది దివ్యాంగులకు 23 లక్షల విలువచేసే బ్యాటరీ, ట్రై సైకిల్లు వినికిడి పరికరాలను అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటిన తర్వాత కస్తూర్బా పాఠశాల తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా అందించాలని సూచించారు. స్పందించాలన్నారు. ఆర్డిటి వారు 65 మంది విద్యార్థులకు మంజూరు చేసిన సైకిళ్లను పంపిణీ చేశారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకునేందుకే..

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని వికలాంగులకు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి చేతుల మీదుగా ట్రై సైకిళ్లను మంగళవారం చిప్పగిరి మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ జూటూరు హేమలత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలలోనే వికలాంగులను అలిమికో కంపెనీ కి చెందిన బ్యాటరీ మూడు చక్రాల సైకిల్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని ఆయా గ్రామాల వికలాంగులకు 15 మంది వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు,16 మంది వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇంచార్జ్ ఈఓఆర్‌డి బాలన్న, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు ఆదుకుంటాం

విశాలాంధ్ర, హొళగుంద. హొళగుంద తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ నూర్జహాన్ బి అధ్యక్షతనలో ఆస్పిరేషన్ బ్లాక్ (నీతి ఆయోగ్) ఏడిఐపి పథకం ద్వారా వికలాంగులకు మంగళవారం వివిధ రకాల మోటార్ సైకిల్, చక్రాల కుర్చీలు, మూడు చక్రాల సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చెయ్యి కాళ్ళ కాలిపర్లు, ఊత కర్రలుఇతర పరికరాలను పంపిణీ చేశారు. టిడిపి సీనియర్ నాయకుడు పంపాపతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించారని అలాగే దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మోదీ, చంద్రబాబుప్రభుత్వంలో వికలాంగులకు పరికరాలు అందించి చేయూతనియడం గొప్ప విషయమని అన్నారు డి ఎల్‌డిఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో వికలాంగులకు పరీక్షలు నిర్వహించి డిఆర్డిఏ శాఖ ద్వారా 140 మందికి వివిధ రకాల పరికరాలు అందించామని వీటిని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులు ఎవరూ అధైర్య పడవద్దు.. ప్రభుత్వం నుంచి అందించే ఏ సహాయమైనా అందించడానికి సహకరిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాదెమ్మ, సర్పంచులు రంగమ్మ, మౌలాలి, ఎంపీటీసీ శివన్న, ఎండిఓ సుహాసినిమ్మ, డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు

రూ.19.50కోట్లుతో జలజీవన్ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గోనెగండ్ల: -రూ. 19.50 కోట్లుతో జలజీవన్ పనులను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. మంగళవారం గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర జలజీవన్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ నీటిని మండలంలో గాజులదిన్నె, పిల్లిగుండ్ల, నెరుడుప్పుల, ఓంటేదిన్నే, వీరంపల్లి,బొడెపాడు, కున్నూరు పుట్టి పాశం, వేముగోడు, పెద్దనెలుటూర్, చిన్ననెలుటూర్, కులుమాల, రాళ్లదొడ్డి, కడిమెట్ల, ఎర్రకోట, ఎమ్మిగనూరు, గ్రామాలకు త్రాగునీరు ఏప్రిల్ నెల కల్లా అందిస్తామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యంమని అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం 5ఏళ్లలో మాటలకే పరిమితమైందని అన్నారు. అనంతరం విజయవాడ వరద బాధితులకు గోనెగండ్ల 11వార్డు మెంబర్ అక్బర్ వలి రూ.5 వేలు, టిడిపి మైనారిటీ యవ నాయకులు రూ.5 వేలు, చిన్న నెల్లూరు టూర్ నాగన్న రూ.10 వేలు, అగ్రహారం శిభూషణంరెడ్డి రూ.10 వేలు, గాజుల దిన్నె గ్రామ కమిటీ రూ.5 వేలు, రూ.ఓంటేదిన్నె టీడీపీ గ్రామ కమిటీ రూ.5 వేలు సహాయం చేశారు. టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, తిరుపతయ్య, గాజుల దిన్నె హనుమంతు, బేతాళ బడేసా, కృష్ణమ్మ నాయుడు,రంగస్వామి నాయుడు,గంజల్ల రంగారెడ్డి,పెద్ద లక్ష్మన్న ఊట్ల రంగస్వామి, డీలర్ పక్ఫుర్‌ద్దీన్, విలేకరి గౌస్, రాముపురం రఫీక్, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ నరసప్ప పాల్గొన్నారు.

శ్రీ రంగాపురంలో పొలంబడి..

విశాలాంధ్ర- వెల్దుర్తి: శ్రీరంగాపురం పొలంబడి కార్యక్రమంలో పత్తికొండ ఏ డిఏ విజయమోహన్ మాట్లాడుతూ మంచి వ్యవసాయ పద్ధతులు (జి.ఏ.పి) లతో సాగు చేసిన కొర్ర పంట పై, మనుషుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జి.ఏ.పి, పొలంబడి ద్వారా కొర్ర పంటలో తక్కువ పురుగు మందులు వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించారు.గ్రామంలో సాగు చేసిన కొర్రపంట దిగుబడిని నాణ్యతా ప్రమాణాల నిమిత్తము, భూమేశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో పురుగుమందుల అవశేషాలు కనుక్కోని పంటకు మంచి ధర కల్పిస్తామన్నారు. మంచి వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలని కోరారు

స్వచ్ఛతా హీ సేవా అందరి లక్ష్యం కావాలి ..

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్ : కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ పిలుపు మేరకు మంగళవారం స్థానిక బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్ డాక్టర్ యన్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం మీదుగా రాజవిహార్ కూడలి వరకు నిర్వహించారు. దేశ వ్యాప్తంగా పౌరులలో పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ప్రిన్సి పల్ పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన నిమిత్తం 400 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ శాంత కుమారి, స్వప్న, కళాశాల లెక్చరర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మనందరి బాధ్యత..

విశాలాంధ్ర దేవనకొండ రూరల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీడీఓ గౌరీదేవి, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ పేర్కొన్నారు. స్వచ్ఛతసేవ హీ 2024 కార్యక్రమంలో భాగంగా దేవనకొండ మండల కేంద్రంతో పాటు అన్ని సచివాలయాలలో ఆయా పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో గ్రామాల్లోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇల్లు, వీధులు,దేవాలయాలు,పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

తడకనపల్లిలో

విశాలాంధ్ర-కల్లూరు: మండల పరిధిలోని తడకనపల్లి గ్రామంలో స్వచ్ఛతయే సేవ ప్రోగ్రాం నిర్వహించారు. సర్పంచ్ సాహెరాభి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మానవ హారం నిర్వహించారు. పంచాయతీ సెక్రెటరీ కుమార్ సర్పంచ్ సహేరబీ,గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు జబెదబీ, వామనముద్రం గ్రామ టీడీపీ నాయకులు కోటేశ్వరయ్య జనసేన నాయకులు సలాం, దామోదర్, మున్సిపాలిటీవర్కర్ హరిశ్చంద్ర, ఆశవర్కర్ చంద్రమ్మ, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంలో మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్ కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ స్వచ్ఛతా సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛభారత్ కమిటీ కోఆర్డినేటర్ హెచ్. రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు కళాశాలలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల యొక్క షెడ్యూల్ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు

డోన్ న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడంపై జిల్లా జడ్జికి ఫిర్యాదు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : డోన్ బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి ప్రసాద్‌పై డోన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసుపై డోన్ న్యాయవాదులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి కలిసి విన్నవించారు. ఓ సివిల్ కేసులో పిటిషన్ తరపున చేస్తున్న లక్ష్మి శెట్టి ప్రసాద్ పై డోన్ సీఐ ఇంతియాజ్ భాషా సెక్షన్ల కింద 447 ,427 ల కింద న్యాయవాదిని అతని కుమారుడిని స్థల యజమాని నిందితులుగా చేసినట్లు జడ్జికి వివరించారు. సమస్యను విన్న న్యాయమూర్తి తాను నంద్యాల ఎస్పీని పిలిపించి మాట్లాడి తగు చర్యలు తీసుకొని చట్టం ప్రకారం న్యాయం చేస్తామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వారిలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బివిఎస్ రవికాంత్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎం .సుబ్బయ్య, మోహన్ రెడ్డి, తిరుపతయ్య, డోన్ న్యాయవాదులు రవి మోహన్, మంజునాథ్, సంతోష్, గజేంద్రరావు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి...

విశాలాంధ్ర-పత్తికొండ: విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు హరికృష్ణ ఆచారి డిమాండ్ చేశారు. మంగళవారం నాలుగు స్తంభాల కూడలి దగ్గర విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ భగవానుడు చిత్రపటానికి ఆర్డిఓ రామలక్ష్మి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణ ఆచారి మాట్లాడుతూ ప్రపంచానికి ఎన్నో శిల్పాలు అందించిన విశ్వకర్మ భగవానుడి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శంకరయ్య చారి, బ్రహ్మయ్య ఆచారి,ఆనందాచారి, మౌనే ష్, సిద్ధయ్య, మధు, నాగరాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వేరుశనగ పంటల పరిశీలన

విశాలాంధ్ర-గోనెగండ్ల: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను వేముగోడు, హంద్రీ కైరవాడి గ్రామాలలో పత్తి,వేరుశనగ పంట పొలాలను వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి బుట్టా రేణుక స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఎమ్మిగ నూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు తక్షణమే అధికారులు పంట భీమ నమోదు చేసి, ప్రభుత్వం నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసిన వేరుశనగ, పత్తి పంటలను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బుట్టా శివ నీలకంఠ, వేముగోడు కృష్ణారెడ్డి, అల్వాల ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు.

గర్వించదగిన నాయకుడు మోదీ



విశాలాంధ్ర, హొళగుంద హొళగుంద గాయత్రి దేవి ఆలయ ఆవరణలో మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరిపారు. గాయత్రీ దేవికి, భారతమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అందరికీ ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతులైన విద్యార్థులకు మెడల్‌ను, సర్టిఫికెట్ను జిల్లా బిజెపి మహిళా ఉపాధ్యక్షురాలు ఈడిగా సుధా పంపిణీ చేశారు. జాతీయ బీజేపీ కౌన్సిల్ సభ్యులు చిదానంద మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో గర్వించదగ్గ నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు. కార్యక్రమానికి బిజెపి మండలాధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్ అధ్యక్షత వహించారు .

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18, సెప్టెంబరు 2024

ఛాంపియన్‌షిప్ సాధించిన మదర్ మోడల్ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-అవుకు: నంద్యాల పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన నంద్యాల పట్టణంలో జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాక్సింగ్ ఛాంపియన్షిప్-2024 పోటీలలో బాలుర మరియు బాలికల విభాగాలలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రెండు విభాగాలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ ను సాధించారని అన్నారు. బాలికల విభాగంలో 9 బంగారు పథకాలు, 10 వెండి పథకాలు, 10 ఇత్తడి పథకాలను సాధించారని, బాలుర విభాగంలో 6 బంగారు పథకాలు, 10 వెండి పథకాలు, 11 ఇత్తడి పథకాలతో మొత్తం 56 పథకాలు సాధించారని అన్నారు. శిక్షణ ఇచ్చిన శిక్షకుడు చంద్రమోహన్ గౌడ్ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు విద్యార్థులను శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉంచుతాయని అన్నారు. జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులందరూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని అన్నారు. గతంలో కూడా తమ పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించారని ఈ సందర్భంగా తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రామ సుబ్బమ్మ, ప్రిన్సిపాల్ సాయి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయుడు రాయసం మురళీ మోహన్, ఉపాధ్యాయులు విజయ్, మద్దిలేటి,మధు, కొండన్న, ఉపాధ్యాయినీలు సుగుణ, తేజస్విని ఉష విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర, హొళగుంద.. హొళగుందలో మంగళ వారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరిపారు దేవమ్మ గుడి నుండి మేళ తాళాలతో విశ్వకర్మలు, మహిళలు, 101 కలశాలతో పురవీధుల గుండా ఊరేగించి దేవి ఆలయానికి గంగమ్మ పూజ నిర్వహించారు స్థానిక మారమ్మ దేవి ఆలయం నుండి విశ్వకర్మలు విశ్వకర్మ చిత్రపటాన్ని మేళతాళాలతో ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు దేవమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కులవృత్తులతో జీవిస్తున్న విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని పిల్లలను చదివించా లని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని కోరారు.

విశాలాంధ్ర- కోసిగి: కోసిగిలో మంగళ వారం బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ భగవానుని పూజా మహోత్స కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ వాస ఆచారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు ముందుగా తనను తాను సృష్టించుకుని ఈ సమస్త సృష్టిని సృష్టించెను అని మూల స్తంభము గ్రంథములో లిఖింపబడిందన్నారు.

ఆశయ సాధనే ఏచూరికి నిజమైన నివాళి

- సంస్మరణ సభలో వక్తలు
- ఏచూరి స్ఫూర్తితో ముందుకెళ్లాలి
: సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్

విశాలాంధ్ర, బ్యూరో. కర్నూలు.. సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ అధ్యక్షతన కర్నూలు లలిత కళా సమితిలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. అతిథులు ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ మాట్లాడుతూ ఏచూరి అడుగుజాడల్లో ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. ఏచూరి లోటును భర్తీ చేసేందుకు పని చేయాలన్నారు. ఏచూరి సిపిఎం గుర్తింపును ఎన్నో రెట్లు అభివృద్ధి చేశారన్నారు. ప్రపంచ పరిణామాన్ని విశ్లేషించి చెప్పగలిగే నాయకుడు ఏచూరి అని కొనియాడారు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలతో మంచి అనుబంధం ఆయనకు ఉందన్నారు. సోషలిజానికి మించిన ప్రత్యామ్నాయం లేదని, సోషలిజమే మానవజాతి గమ్యమని ఏచూరి చెప్పారన్నారు. ఏచూరి గొప్ప మేధావి అని, గొప్ప పార్లమెంటేరియన్ అని కొనియాడారు. ప్రధానులుగా ఉన్న మన్మోహన్ సింగ్, మోదీ, కేంద్ర మంత్రులు ఏచూరి ప్రసంగాన్ని శ్రద్ధగా వినేవారన్నారు. గొప్ప మేధాసంపత్తి కలిగిన వ్యక్తి అని, గొప్ప ప్రజాస్వామివాది ఏచూరి అని తెలిపారు. ఏచూరి చొరవతో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు కర్నూలుకు 25 కోట్లు అదనపు నిధులు వచ్చాయన్నారు. ప్రజాస్వామ్య యోధుడిగా అందరిలో గుర్తింపు పొందిన వ్యక్తిత్వం ఏచూరిదని తెలిపారు. ఉన్నత స్థాయి కుటుంబం నుంచి వచ్చి పేదల కోసం చివరి శ్వాస వరకు పోరాడారన్నారు. కార్యకర్తలు అంటే ఆయనకు ఎనలేని ప్రేమని, ఆయన మరణం పార్టీకి, ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు, మేధావులకు లోటని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఏచూరికి కర్నూలు జిల్లాతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎస్ ఆర్ సి, సిపిఎ సభలో పాల్గొని మైనార్టీలకు భరోసా ఇచ్చారన్నారు.

దేశం గర్వించదగ్గ నాయకుడు - టీడీపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ఏచూరి దేశం గర్వించదగ్గ నాయకుడని టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న నిరాడంబరంగా ఆయన సొంతంగా కారు నడుపుకుంటూ వచ్చారన్నారు. అలాంటి మహనీయులు ఉన్న ఎస్‌ఎఫ్‌ఐలో వారి అడుగుజాడల్లో పనిచేయడం వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నా నన్నారు. ధైర్యంగా, నిజాయితీగా ఉండటం నేర్పించా రన్నారు. అందుకే ఏ మచ్చ లేకుండా జీవిస్తున్నామన్నారు. ఏచూరి చూపిన మార్గం దేశానికి, రాబోయే తరాలకు అవసరం అన్నారు.

మగధీరుడు ఏచూరి - మాజీ మంత్రి మారెప్ప

ఇందిరాగాంధీతోనే రాజీనామా చేయించిన మగధీరుడు ఏచూరి అని మాజీ మంత్రి మూలింటి మారెప్ప అన్నారు. ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అన్నారు. తాను చదువుకునే రోజుల్లో కమ్యూనిస్టు కార్యక్రమాలకు వెళ్లే వాడిని అన్నారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి సవరణలు చేయించిన దమ్మున్న నాయకుడు అని కొనియాడారు. చట్టసభల్లో అసలైన చర్చ జరగాలంటే వామపక్ష నాయకులు రావాలన్నారు. ఏచూరికి భారతరత్న, పద్మశ్రీ ఇవ్వాలన్నారు.

ప్రతివాదుల్లో దిట్ట ఏచూరి

- రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య

పార్లమెంటులో ప్రతివాదుల్లో దిట్ట ఏచూరి అని రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య తెలిపారు. ప్రభుత్వ లోటుపాట్లను నిర్మొహమాటంగా ఎత్తిచూపేవారన్నారు. ఆయన విమర్శలు, చర్చలు చాలా లోతుగా ఉంటాయన్నారు. రాచఠాకులకు బ్రేకులు వేసి ఇది లౌకిక దేశమని ఎలుగెత్తి చాటే వారన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలకు కర్నూలు వచ్చిన ఏచూరితో వేదిక పంచుకోవడం తనకు గర్వ కారణమన్నారు.

అందరూ భారతీయులమని చాటిచెప్పిన మహనీయుడు

- ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

కుల, మత, ప్రాంతాల వారీగా కాకుండా అందరం భారతీయులమని చాటి చెప్పిన మహనీయుడు ఏచూరి అని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి శంకర్ శర్మ తెలిపారు. ఏచూరి ఐక్యా జీయస్ స్థాయిలో ఉండేదన్నారు. ఏచూరి హైదరాబాదులో విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రతిభ కనబరిచి అమెరికా అధ్యక్షునితో బ్రేక్‌ఫాస్ట్ చేసే అవకాశం వచ్చిందన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా ఆయనతో చర్చించే వారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్లే వారని తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఏచూరిని కలిశానని గుర్తు చేసుకున్నారు.

దేహాన్ని కూడా త్యాగం చేయడం గొప్ప విషయం

- సిపిఐ నాయకులు జగన్నాథం

ఏచూరి మరణించిన తర్వాత దేహాన్ని కూడా మేధస్సు కోసం త్యాగం చేయడం గొప్ప విషయమని సిపిఐ నాయకులు జగన్నాథం తెలిపారు. ఏచూరి లాంటి మహోన్నతమైన వ్యక్తితో తాను కర్నూలులో ఒకసారి వేదిక పంచుకున్నానని గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని లేకుంటే పెట్టుబడిదారుల అరాచకాలు పెరిగి పోతాయని తెలిపారు. ఇందిరాగాంధీతో రాజీనామా చేయించడం సామాన్యమైన విషయం కాదన్నారు.

గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దారు

- జనసేన రాష్ట్ర నాయకులు సుబ్బయ్య

హనీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులకు అవసరమైన సాయం అందించి గొప్ప వ్యక్తులుగా ఏచూరి తీర్చిదిద్దారని జనసేన రాష్ట్ర నాయకులు సుబ్బయ్య తెలిపారు. అపారమైన మేధస్సు ఏచూరి సొంతమన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు ఏచూరి రాజకీయ తరగతులకు వెళ్లే వాళ్లమని గుర్తు చేసుకున్నారు. చదువు పూర్తి అయ్యాక నిరంతరంతో సాగిన వ్యక్తి ఏచూరి అని తెలిపారు.

వామపక్ష ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలి

- ఎన్వైసిఐ నాయకులు నాగన్న

ఏచూరి విద్యార్థి దశలోనే విద్యార్థి సమస్యలపై పోరాడుతూ ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని ఆమె సమక్షంలోనే చెప్పారని ఎన్వైసిఐ నాయకులు నాగన్న తెలిపారు. వామపక్ష ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే దృక్పథాన్ని పెంచుకోవాలన్నారు.

చరిత్రలో నిలిచిపోతారు

- జనసేన కర్నూలు నియోజకవర్గ ఇన్చార్జి అర్షద్

ఏచూరి లాంటి వాళ్లు చరిత్రలో నిలిచిపోతారని జనసేన కర్నూలు నియోజకవర్గ ఇన్చార్జి అర్షద్ తెలిపారు. ఏచూరికి అన్నం పెట్టిందీ ఫోటో తీసుకున్నానని విష్ణవ మీరు శిఖరంతో దిగిన ఫోటో చూస్తుంటే తన హృదయం చలించిపోయిందని తెలిపారు. తను బూర్జువా పార్టీలో ఉన్న తన అస్తిత్వం కమ్యూనిజం అన్నారు. వైద్యులు, కర్నూలు మెడికల్ కళాశాలలో పూర్వ విద్యార్థి మధు మాట్లాడుతూ కర్నూలు వైద్య కళాశాలలో విద్యార్థి సంఘంలో పనిచేసే రోజుల్లో ఏచూరి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుగా ఉన్నారన్నారు. సమాజంలో జరిగే దోపిడీని ఒక కథల సామాన్యులకు అర్థమయ్యేలా ఏ చూరి చెప్పేవారు న్నారు. విశ్వనరుడిగా నిజమైన కమ్యూనిస్టుగా జీవితాన్ని సాగించారన్నారు. ఆయన జీవితం మనకు స్ఫూర్తినివ్వాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పిరెడ్డు, నగర కార్యదర్శులు రాముడు, రాజశేఖర్, బీసీ సాధికార కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, టీజేవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, వైద్యులు ఓబులరెడ్డి పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర (కౌతాళం రూరల్) : కౌతాళంలోని శివప్ప నగర్‌లో నెలకొన్న పారిశుద్య సమస్యపై తెలుగు రైతు జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు సందర్శించి పరిశీలించారు. శివప్ప నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురికి నీరు నిలబడి గుంటగా ఏర్పడిందన్నారు. దీంతో దోమలకు నిలయంగా మారి కాలనీ ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని గ్రామ కాలనీవాసులు వెంకటపతి రాజుకు విన్నవించారు. అలాగే కాలనీ మొత్తంలో ఒక్క సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టలేదని రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. కాలనీలో సుమారు 200 వరకు ఇల్లు ఉన్నాయని దారాపూగా పెద్దలు పిల్లలు మొత్తంగా వెయ్యి మంది వరకు నివసిస్తున్నారని వివరించారు. వెంకటపతి రాజు స్పందించి అధికారులతో చర్చించి డ్రైనేజీ నిర్మాణం సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

19న జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూలు నగర విఠల్ నగర్‌లోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా మైదానంలో కర్నూలు జిల్లా జూనియర్ (19 ఏళ్ల లోపు బాల బాలికల) జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు ఈనెల 19వ తేదీన (గురువారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి నాగరాజ్ తెలిపారు. పోటీలలో గెలుపొందిన జట్టుకు బహుమతులతో పాటు వ్యక్తిగత క్రీడా ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రంతో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఎంపిక పోటీలలో హాజరవ్వాలని తెలిపారు. 01-04-2005 తర్వాత జన్మించినవారు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు.

మినీ గోకుల షెడ్లు నిర్మాణానికి 165 దరఖాస్తులు

విశాలాంధ్ర, హొళగుంద. హొళగుంద మండలానికి 50 మినీ గోకుల షెడ్లులు మంజూరు అయితే మండలంలో ఇప్పటికే 1 65 మంది దరఖాస్తు లు అందాయని పశువైద్యాధికారి డాక్టర్ సోమశేఖరగౌడ్ మంగళవారం తెలిపారు రెండు పశువులకు గాను ఉపాధి హామీ నిధుల ద్వారా లక్ష 15 వేల రూపాయలు మంజూరు అయితే ఇందులో రైతు వాటా 15 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. నాలుగు పశువులకు గాను 1,85,000 నిధులు మంజూరు అయితే రైతు వాటా రూ.18,500 కట్టాల్సి ఉంటుందని ఆరు పశువులకు గాను రెండు లక్షల 30000 రూపాయల నిధులు మంజూరు అయితే రూ.23 వేలు రైతులు మినీ గోకుల షెడ్డు నిర్మాణానికి కట్టాల్సి ఉంటుందని అన్నారు.

దళిత మహిళపై దాడిలో అసలైన దోషులను శిక్షించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మపై దాడి ఘటనలో అసలైన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీఎస్ఐ దళిత ఆదివాసి సంస్థ డైరెక్టర్ రెవరెండ్ రిటైర్డ్ పాస్టర్ దానియేల్ ప్రేమ్ కుమార్ మంగళవారం పెద్దకడబూరు తాహశీల్దార్ శ్రీనాథ్ ను కలిసి డిమాండ్ చేశారు. దాడికి ప్రోత్సహించిన నిందితులను వదిలి, రజక సామాజిక కుటుంబాలను మాత్రమే అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. సమగ్ర విచారణ చేసి అసలైన దోషులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ మత్తయ్య మనోహర్ బాబు, దళిత సంఘాల నాయకులు ఆరేకల్ దేవదాసు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎస్పీ, కలెక్టర్ సందర్శించలేని దుస్థితి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : కల్లుకుంట గ్రామంలో కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడన్న నేపంతో అబ్బాయి తల్లి మాదిగ గోవిందమ్మను ఇంట్లో ఉన్న ఆమెను లాక్కొచ్చి వస్త్రహీనురాలను చేసి స్తంభానికి కట్టేసి సభ్య సమాజం తలదించుకునేలా అవమానించిన,గాయపరిచిన కనీసం జిల్లా ఎస్పీ గానీ కలెక్టర్ గానీ గ్రామాన్ని సందర్శించని జరిగిన విషయం తెలుసుకోలేని, దురావస్థలో హొళగుంద రెవెన్యూ శాఖ ఉందని , మాజీ ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు బొగ్గుల తిక్కన్న, గుమ్మల లక్ష్మన్న, అరి కంటి జమ్మన్న ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అగ్రవర్ణ చేతుల్లో అవమానించబడి గాయపడిన మాదిగ ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాదిగ గోవిందమ్మను వారు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న నేటికీ దళితులను మనుషులు మనుషులుగా చూడలేని దురావస్థలో అగ్ర వర్ణ సమాజం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడు కులాంతర వివాహం చేసుకోవడం మాదిగ గోవిందమ్మ కుటుంబం చేసిన పాపమని ఈ నెపాన్ని అగ్రవర్ణ సమాజం సాకుగా చూపి, గ్రామంలోకి పంట నమోదు నిమిత్తమై వచ్చిన గోవిందమ్మను సభ్య సమాజం తలదించుకునేలా దారుణంగా అవమానించారని ఇంతటి అగ్రవర్ణ కులోన్మాదాన్ని మానవత్వం లేదా అని వారు ప్రశ్నించారు. దళిత గోవిందమ్మ అవమానించిన దంలో కేవలం చాకలి కులం వారు మాత్రమే అందులో లేరని ఇంకా బీసీల్లో బలమైన కులాలు పాత్ర కూడా ఇందులో ఉందని తెలిపారు.

పారిశుధ్యానికి పెద్దపీట వేయండి

విశాలాంధ్ర-వెలుగోడు

వెలుగోడు మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేశారు. ఎంపీడీవో అమానుల్లా మాట్లాడుతూ గ్రామాలలో చెత్త డిబ్బలను గుర్తించి, వాటిని తొలగించి, ఆ చుట్టుపక్కల నివసిస్తున్న వారికి అవగాహన కల్పించాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ:

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, అందుకు అధికారులు కూడా సమన్వయంతో గ్రామాలలో విధులు నిర్వహించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నుండి అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పడి నినాదాలు చేశారు. అతిసారా, మలేరియా వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యమన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, మండలాధ్యక్షులు బుడ్డా భాగ్యమ్మ, ఎస్సై రామాంజనేయులురెడ్డి, గ్రామ సర్పంచ్ ఓబులేసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే ప్రతి ఒక్కరి లక్ష్యం

విశాలాంధ్ర, రుద్రవరం :

గ్రామాల స్వచ్ఛతే ప్రతి ఒక్కరి లక్ష్యంగా భావించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేక అధికారి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నుండి ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని అమ్మవారిశాల నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు కోటయ్య, లక్ష్మి, ఈవోపిఆర్డి శర్మ, ఏవో వరలక్ష్మి, గ్రామ సర్పంచ్, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఏపీఎం కల్పలత దేవి, ఈవో సుబ్బానాయుడు, రంగనాయకులు శెట్టి పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తే.. ఆరోగ్యవంతమైన జీవితం

విశాలాంధ్ర, బనగానపల్లె:

ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటి వాటిని పెంచినప్పుడే మానవులు ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించవచ్చునని నంద్యాల జిల్లా డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బారెడ్డి, మండల అభివృద్ధి అధికారి నాగరాజు, ఆరోగ్యశాఖ అధికారి స్వరూప పేర్కొన్నారు. మంగళవారం నాడు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికల పాఠశాల, పట్టణంలోని పలు వీధులలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామ స్వచ్ఛత హి సేవా పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి పచ్చదనం పరిశుభ్రతపైన అవగాహన కల్పించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర, జూపాడుబంగ్లా :

మన చుట్టుపక్కల గృహాల చుట్టూ, రోడ్లు, డ్రైనేజీ కాలువలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, డీఎంహెచ్ఓ శారదమ్మలు అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని17 సెప్టెంబర్ నుండి 1 అక్టోబర్ 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో సూర్యనారాయణ తెలిపారు. జూపాడుబంగ్లాలో విద్యార్థులు పొదుపు మహిళలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేసి ప్రారంభించారు. డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇళ్ల ముందర నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారన్నారు. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ట్యాంకులను శుభ్రంగా క్లీన్ చేయించి చెల్లించాలని అధికారులను తెలిపారు. ఈవోపీఆర్డీ మధుమోహన్ చక్రవర్తి, డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, నాగన్న, అగ్రికల్చర్ ఏవో కృష్ణారెడ్డి, ఏపీవో గౌరీబాయ్, సిహెచ్ఓ వాహబ్, హెల్త్ సూపర్వైజర్ రాముడు, సర్పంచ్ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి శాంతయ్య, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర మంత్రాలయం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో మణి మంజరి అన్నారు మంగళవారం రాఘవేంద్ర స్వామి కూడలి దగ్గర స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా ఉండొచ్చని అలాగే ఆరోగ్యంగా ఉండొచ్చని అన్నారు. గ్రామ సర్పంచ్ టి భీమయ్య విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు..

విశాలాంధ్ర హొళగుంద. స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ రంగమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు పొదుపు మహిళలు ప్లే కార్డు పట్టుకొని నినాదాలు ఇచ్చారు డిఎల్డిఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు గ్రామ సుందరీకరణకు అందరూ సహకరించాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, వెలుగు ఏపిఎం హనుమంతు, వైకాపా నాయకుడు పంప సచివాలయం సిబ్బంది, పొదుపు మహిళలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

అందరూ భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర, నందవరం : స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం అందరూ భాగస్వామ్యం కావాలని టీడీపీ యువ నాయకులు, దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్‌రావు దేశాయ్ అన్నారు. మంగళవారం నందవరం లోని యంపియుపి ఉర్దూ పాఠశాలయందు ఏవో కృష్ణమూర్తి అధ్యక్షతన అక్కడి ఉపాధ్యాయులు, సచివాలయం అధికారులు మానవహారాన్ని ఏర్పాటుచేసి స్వచ్ఛతాహి గురించి విద్యార్థులకు తెలియచేశారు.

స్వచ్ఛతా,పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-చాగలమర్రి : గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరు కలిసికట్టుగా పారిశుధ్యం,పరిశుభ్రత పై దృష్టి సారించాలని, స్వచ్ఛత హి సేవ సాధ్యమవుతుందని జిల్లా బిసి కార్పోరేషన్ ఈడి,మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్ తెలియజేసారు. చాగలమర్రి పట్టణంలో పంచాయతీ రాజ్,వైద్య, ఆరోగ్య,విద్య,ఐసిడిఎస్,తదితర శాఖల అధికారులు, సిబ్బంది కలిసి మంగళవారం స్వచ్ఛత హి సేవా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ పరిశుభ్రత పై నినాదాలు చేశారు. రాజీవ్ గాంధీ సెంటర్‌లో మానవహారం ఏర్పడి స్వచ్ఛత హి సేవా పై ప్రసంగించారు.కార్యక్రమం లో నంద్యాల డివిఎల్పిఓ రాంబాబు, ఎంపీడీఓ మహబూబ్ దౌలా,ఈఓపిఆర్డి తాహిరహుసేన్, ఎంఈఓలు అనురాధ, న్యామతుల్లా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల పాల్గొన్నారు.

సజ్జలు క్వింటా గరిష్ఠ ధర రూ 2,611

విశాలాంధ్ర జిల్లా పరిషత్ : కర్నూల్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ కు మంగళవారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి 74 క్వింటాళ్ల సజ్జలు దిగుబడులు రాగా క్వింటా కనిష్ట ధర 22 11 మధ్యధర 24 31 గరిష్ట ధర 26 11 పలికింది వేరుశనగలు గరిష్ట ధర 72 76 పూల విత్తనాలు గరిష్ట ధర 57 49 ఆముదాల గరిష్ఠధర 5841 వాము గరిష్ట ధర 21 200 మొక్కజొన్నలు గరిష్ట ధర 26 27 కందులు 98 96 ఉల్లిగడ్డలు గరిష్ట ధర 41 08 కొర్రలు గరిష్ట ధర 29 11 మినుములు గరిష్ట ధర 74 69 వ్యాపారస్తులు కొనుగోలు చేశారు

వంట నిర్వాహకులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర తుగ్గలి: మండలంలోని పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మూడు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజువారి మెనూ పాటించే విధంగా వంటలో నాణ్యత మరియు శుభ్రత వంటి అంశాలను పరిగణలో తీసుకొని వంట నిర్వాహకులకు శిక్షణ ఉంటుందన్నారు.

19న మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

విశాలాంధ్ర తుగ్గలి: సెప్టెంబర్ 19 గురువారం మండల స్థాయి అన్ని పాఠశాలల క్రీడా పోటీల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల విద్యా శాఖ అధికారి రామ వెంకటేశ్వర్లు అధ్యక్షతన తుగ్గలి మండల స్కూల్ ఆట పోటీల నిర్వహణపై వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్.ఎన్ పెండేకల్ క్రీడామైదానం లో ఉదయం 9 గంటలకు బాల బాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. మండలంలోని జిల్లాపరిషత్,గురుకుల, కేజీబీవీ,ఆశ్రమ పాఠశాలలతో పాటు మండలంలోని ప్రైవేట్ పాఠశాలలలో చదువుతున్న 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేశారు. అండర్-14 అండర్-17 విభాగాలలో కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల్, యోగ,చెస్, షటిల్,బాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ క్రీడల నందు టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని తుగ్గలి స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ పి.డి పాండు రంగరాజు తెలిపారు. జిల్లా క్రీడలో పాల్గొనే క్రీడాకారులు అండర్-14 విభాగంలో బాలురు-51 కేజీలు, బాలికలు-48 కేజీలు మరియు అండర్-17 విభాగంలో బాలురు-55 కేజీలు,బాలికలు-55 కేజీలు మించి ఉండరాదని ఆయన తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే పత్తికొండ నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మిగిలిన క్రీడలు ఫుట్బాల్, క్రికెట్,త్రోబాల్,సాఫ్ట్‌బాల్ వంటి క్రీడలు ఈ నెల (సెప్టెంబర్) చివరి వారం కర్నూల్ నందు నేరుగా జిల్లాస్థాయి సెలక్షన్ విధానంలో జరుగుతాయని తెలిపారు. క్రీడాకారులు తప్పనిసరిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల మరియు వ్యాయామ ఉపాధ్యాయుల సంతకంతో కూడిన ధ్రువపత్రాలు తీసుకొని రావాలని ఫిజికల్ డైరెక్టర్ పాండు రంగరాజు తెలిపారు. సమావేశంలో పత్తికొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ జిల్లా సెక్రెటరీ చందు నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్,హనుమన్న, అంజనేయులు, రంగస్వామి సలోమీ,జయలక్ష్మి,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మైపర్‌లో ఘనంగా జార్జ్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు నందుగల మైపర్ ఫార్మసీ కళాశాలలో జార్జ్ విద్యాసంస్థల స్థాపకులు అడిమూలపు శామ్యూల్ జార్జి గారి 18వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రతి ఒక్కరూ జార్జి విద్య అభివృద్ధికి ఏ విధంగా కృషి చేసింది కొనియాడారు జార్జి గారి ఆధ్వర్యంలో కర్నూల్ మరియు మార్కాపురంలో వివిధ విద్యా సంస్థలు నెలకొల్పి ఎంతోమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడం జరిగింది వీరి యొక్క వివిధ కళాశాలలో విద్యార్థులు నైపుణ్యంను సంతరించుకొని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధి కలిగి ఉన్నారు. జార్జ్ గారి ఆధ్వర్యంలో కర్నూల్ లో బీఈడీ కళాశాల, టిటిసి, ఎన్ ఆర్ సి స్కూల్, మై పర్ ఫార్మసీ కళాశాల ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి అలాగే మార్కాపురంలో ఇంజనీరింగ్ కళాశాల మరియు బీఫార్మసీ కళాశాలలో నెలకొల్పి రెండు ప్రాంతాల్లో రెండు ప్రాంతాల్లో విద్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జార్జిస్ జార్జి చిన్న కుమారుడైన డాక్టర్ విద్యాసంస్థల సతీష్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ రవికుమార్ రెడ్డి మొదలగువారు పాల్గొని జార్జ్ గారిని స్మరించుకోవడం జరిగినది ప్రతి ఒక్కరూ జార్జ్ అడుగుజాడల్లో నడిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

పీఎం ఘర్ యోజన ఇంటి నిర్మాణం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని టైలర్ ప్రశాంత్ కు పీఎం ఘర్ యోజన పథకం కింద గృహ నిర్మాణం చేపట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఇంటి పట్టాలను ఎంపీడీవో అమానుల్లా, అధికారులు ఇంటికి అందజేశారు. ఇంటి నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయడం వల్ల నిర్మాణం చేపట్టి, ఇంటి నీ ప్రారంభం చేశారు. వెలుగోడు మండల ఎంపీడీవో అమానుల్లా, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, హిదాయత్ అలీఖాన్ పాల్గొన్నారు